క్లుప్తంగా

కేటీఆర్ జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలి

హాలియా : పట్టణంలో నేడు నిర్వహించే మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని ఆ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నోముల భగత్ సమక్షంలో కేక్ కట్ చేయడంతోపాటు రక్తదాన శిబిరం, అనాథలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయనున్నారు. అనంతరం నియోజకవర్గంలోని విద్యార్థులకు ఉచిత బస్ పాస్ అందజేయనున్నట్లు తెలిపారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

దేవరకొండ : ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూర్యతండా సర్పంచ్ నారాయణనాయక్ అన్నారు. హైదరాబాద్ జీవన్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఆ తండాలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇందుకు సహకరించిన నేనావత్ శివ, కిషన్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మా, లచ్చిరాం, లాలు, పాండు, హనుమంతు, బలరాం తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా లక్పతినాయక్


నియామకపత్రం అందజేస్తున్న బెల్లయ్య నాయక్

డిండి : కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా మండల పరిధిలోని దాసరినెమలిపూర్‌తండాకు చెందిన మూడావత్ లక్పతినాయక్‌ను నియమించారు. ఆదివారం ఈ సందర్భంగా ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు బెల్లయ్య నాయక్ హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో లక్పతినాయక్‌కు నియామక పత్రం అందజేశారు. తన ఎన్నికకు సహకరించిన వారందరికి లక్పతినాయక్ కృతజ్ఞతలు తెలిపారు. గిరిజనుల అభివృద్ధితో పాటు బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

ఎన్నికల విధులపై సమీక్ష

నిడమనూరు : ఎన్నికలకు ముందస్తుగా చేపట్టాల్సిన విధులపై అదనపు కలెక్టర్, నియోజకవర్గ ఎన్నికల అధికారి జె శ్రీనివాస్ ఆదివారం రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఓటరు జాబితాలో మార్పు, చేర్పులకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కరించాలని, ఈవీఎంలపై అవగాహన, పోలింగ్ స్టేషన్లను సందర్శించాలన్నారు. పోలింగ్ స్టేషన్ల మార్పులు, సౌకర్యాలపై నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని తహసీల్దార్లు ప్రమీళ, మంగ, ప్రమీల, పాండు నాయక్, ఎలక్షన్ డీటీలు, సీనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలి


ఆర్థిక సాయం అందజేస్తున్న జనమైత్రి ఫౌండేషన్ సభ్యులు

మిర్యాలగూడ అర్బన్ : ఆపదలో ఉన్న వారిని ఆదుకుని ఆపన్న హస్తం అందించడమే జనమైత్రి ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ వ్యవస్థాక అధ్యక్షులు ఎండీ మునీర్ అన్నారు. అనారోగ్యంతో ఉన్న శివలీలకు పట్టణంలోని కై రేళీ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఫౌండేషన్ తరఫున రూ.30వేలను ఆర్థిక సాయంగా అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అహ్మద్, సుదర్శన్‌రెడ్డి, కిశోర్, సందీప్, వరలక్ష్మి, కళ్యాణ్‌రెడ్డి, పద్మ, జరీనా, నరేందర్, తులసి, కావ్య, కరిష్మ, అంజుమ్, సాయి, నందిని పాల్గొన్నారు.

గడ్డం నారాయణ మృతి తీరని లోటు

చింతపల్లి : మండల పరిధిలోని వర్కాల గ్రామానికి చెందిన గడ్డం నారాయణరెడ్డి మృతి బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం నారాయణరెడ్డి దశదినకర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట వర్కాల సర్పంచ్ వింజమూరి రవి పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

- మణిపూర్ ఘటనపై పాస్టర్స్ ఫెలోషిప్, ప్రజాసంఘాల ఆందోళన


మిర్యాలగూడ టౌన్ : అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు


వేములపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న శామ్యూల్ జాన్సన్

మిర్యాలగూడ టౌన్ : మణిపూర్‌లో ఘటన నిందితులను కఠినంగా శిక్షించే విధంగా ఆ రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి ప్రసాదించాలంటూ ఎమ్మార్పీఎస్, అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సాగర్ రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి ఆదివారం వినతిపత్రాన్ని అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యులు దైద సత్యం మాదిగ, యువజన సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొండేటి వెంకట్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల సంఘం జిల్లా అధ్యక్షులు సూర్యానారాయణ, రాష్ట్ర కార్యదర్శి ఉబ్బపల్లి కాశయ్య, అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు గూడపూరి శ్రీనివాస్, ఊర రామకృష్ణ, వివిధ సంఘాల నాయకులు వజ్జగిరి అంజయ్య, కొండేటి రవికుమార్, మురళి ఉన్నారు.

నిరసన ర్యాలీ..

మణిపూర్ రాష్ట్రంలో జరిగిన సంఘటనపై ఆదివారం పట్టణంలోని దుబ్బతండాలో విశ్వాస పరిచర్య ప్రార్థన మందిరం, హౌజ్ ఆఫ్ ప్రేయర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ ధీరావత్ హన్యానాయక్ మాట్లాడారు. నిందితులను ఆ రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రమాబాయి, డేవిడ్, సుధారాణి, శ్రీనివాస్, సైదులు, వెంకన్న, శైలజ, రాజు, క్రాంతి, పాపయ్య తదితరులున్నారు.

వేములపల్లి : మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై దాడులు చేసి హింసకు పాల్పడుతున్న వారిని కేంద్ర ప్రభుత్వం వెంటనే శిక్షించాలని సెంటినరి బాప్టిస్ట్ చర్చి అధ్యక్షుడు శామ్యూల్‌జాన్సన్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సెంటినరి బాప్టిస్ట్ చర్చిలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇమాన్యుయల్, జాన్ ఇజ్రాయెల్, పి.శ్యామ్‌సన్, వజ్రమ్మ శామ్యూల్, నతానియేల్, విజయప్రేమ్, ఎలిషా, సరితరవి, వెంకటరత్నం, జానయ్య, డానియేల్, శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

హాలియా : మణిపూర్‌లో మహిళలపై అమానుషంగా ప్రవర్తించి, నగ్నంగా ఊరేగిస్తూ హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్, జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో ఆసంఘాల ఆధ్వర్యంలో శాంతిర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు కందుల శివ, ముస్లిం మైనార్టీ జిల్లా నాయకులు షేక్ అన్వర్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ నంద్యాల ఎలీషారావు, జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు పెద్దమాము డేవిడ్‌రాజు, నిడమనూరు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోలే డేవిడ్, వివిధ మండలాల అధ్యక్షులు రమేష్, రవికుమార్, డేవిడ్ నాయక్, ట్రెజరర్ కందుల సామేలు, జనరల్ సెక్రటరీ సూర్యనారాయణ, యేసు, చరణ్, యోహాన్ రాజ్ పాల్, జాన్ మార్క్, జోసఫ్, సురేష్, మనోహర్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మణిపూర్‌లో గిరిజన తెగకు చెందిన మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసిన నిందితులను ఉరితీయాలని ఆలిండియా సమతా సైనిక్ దళ్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం కొండమల్లేపల్లి చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిట్యాల గోపాల్, అందుగుల లక్ష్మీనారియ, ఆదిరాల రమేశ్, ఎదుళ్ల ఎల్లయ్య, ఆదిరాల రాము, అంజయ్య, వెంకటేశ్, గోవర్ధన్, సైదులు, లచ్చయ్య, ముత్యాలు ఉన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్


కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : తెలంగాణలో ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆరో వార్డు కౌన్సిలర్‌తో పాటు పలువురు ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మహమ్మద్ రయీస్, పొన్నెబోయిన సైదులు, జయప్రకాశ్, వెంకట్రాం, వేముల రాజు, నల్లగాసు సత్యనారాయణ, బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

నిడమనూరు : బీజేపీ మాజీ మండల అధ్యక్షురాలు సైదమ్మ, మాజీ ఉపసర్పంచ్ కందుల వెంకటేశ్వర్లు ఆ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం బీఆర్ఎస్ నాయకులు సంపత్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. డీసీసీబీ అధ్యక్షుడు విరిగినేని అంజయ్య, మాజీ ఎంపీపీ చేకూరి హన్మంతరావులు కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు.

సమాజ సేవతోనే ఆనందం


బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్న చైర్మన్ పాండురంగారెడ్డి

హాలియా : సమాజ సేవతోనే ఆనందం కలుగుతుందని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ వైష్ణవి బిల్డర్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. ఆదివారం అనుముల మండలంలోని అలీనగర్, పాలెం, చింతగూడెం, రామడుగు, యాచారం, మారేపల్లి, పులిమామిడి, శ్రీనాథపురం గ్రామాలకు చెందిన 37 మంది నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5వేల చొప్పున బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి ఆర్థిక సాయం అందజేసి మాట్లాడారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు, గిరిజనులు, వికలాంగులు, అనాథలు, వృద్ధులకు ఆసరాగా ఉండేందుకు 'బుసిరెడ్డి ఫౌండేషన్' వారికి అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు శ్రీను, కూరాకుల లింగమ్మ, మజ్జిగపు వెంకట్రాంరెడ్డి, రాములు గౌడ్, వెంకన్న యాదవ్, వెంకట్‌రెడ్డి, విజయ్‌కుమార్, పమ్మి జనార్ధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ రాకేష్, ఉప సర్పంచ్ వెంకన్న, తిరుమలనాథ ఆలయ చైర్మన్ రాంరెడ్డి, నాయకులు ఆంజాద్‌ఖాన్, మట్టారెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీను నాయక్, సురదృన్‌రెడ్డి, శ్యామ్, రామకృష్ణారెడ్డి, అఖిల్‌రెడ్డి, నాగార్జున్‌రెడ్డి, శివానందరెడ్డి, కోటేష్, రమేష్ చారి, లింగస్వామి, శ్రీనాథ్, ముస్తాఫా, వెంకన్న, గంగయ్య, కరీం, భవాని, ఫౌండేషన్ సభ్యులు చిరంజీవి, మహేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం


కొండమల్లేపల్లికి చేరిన సంఘర్షణ సైకిల్ యాత్ర

కొండమల్లేపల్లి : విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆకారపు నరేశ్, ఖమ్మంపాటి శంకర్‌లు అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర ఆదివారం కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు అందించలేదన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రమావత్ లక్ష్మణ్, కుర్ర సైదానాయక్, కోరె రమేశ్, రవీందర్, బి.వెంకటేశ్, జగన్, వీరన్న, సంపత్, శంకర్, సాయి, రవి, తరుణ్, రాహుల్, శ్రావణ్ పాల్గొన్నారు.

దేవరకొండ : తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేశ్, కంభంపాటి శంకర్‌లు అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర ఆదివారం దేవరకొండకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఇప్పటి వరకు నోటు పుస్తకాలు, యూనిఫాంలు అందలేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు రమావత్ లక్ష్మన్, బుడిగ వెంకటేశ్, రేణుక, సైదానాయక్, రవీందర్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

6న ఏఐఎస్ఎఫ్ పూర్వ నాయకుల సమ్మేళనం



మాట్లాడుతున్న వెంకట్‌రెడ్డి

నాగార్జునసాగర్ : ఉమ్మడి నల్లగొండ జిల్లా ఏఐఎస్ఎఫ్ పూర్వ విద్యార్థి నాయకుల ఆత్మీయ సమ్మేళనం ఆగస్టు 6న నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం మాజీ జిల్లా సీనియర్ నాయకులు కట్ట వెంకట్‌రెడ్డి తెలిపారు. ఆదివారం నాగార్జునసాగర్‌లోని విజయవిహార్ మైదానంలో సంఘం మాజీ జిల్లా కార్యదర్శి జిల్లా యాదయ్య అధ్యక్షతన సమ్మేళన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ద్యార్థి ఉద్యమంలో పనిచేసిన ఆనాటి విద్యార్థి నాయకులు ప్రస్తుతం వివిధ రంగాల్లో పనిచేస్తున్నారని వారందరినీ ఒకే వేదిక మీదకు తీసుకువచ్చేందుకు ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సన్నాహక సమావేశంలో మాజీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, మహేశ్, వెంకన్న, సల్పరాజు, సతీష్, సీతారాం నాయక్, వెంకట్‌రెడ్డి, జినుకుట్ల లింగయ్య, రాజేష్‌నాయక్, మల్లిఖార్జున్‌నాయక్ జగన్ పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తుల ఆహ్వానం

మిర్యాలగూడ : ఉపాధి హామీ పథకం, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పండ్ల తోటల పెంపకానికి, బిందు సేద్యం పరికరాలకు ప్రభుత్వం రాయితీలు అందిస్తున్నందున ఈనెల 31లోపు రైతులు దరఖాస్తు చేసుకోవాలని మిర్యాలగూడ ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మీ తెలిపారు. ఐదెకరాల లోపు ఉన్న ఎస్సీ, ఎస్టీ, ఉపాధి జాబ్ కార్డులు ఉన్న ఉన్న రైతులు అర్హులని తెలిపారు. మామిడి, బత్తాయి, నిమ్మ, జామా, సీతాఫలం, సపోట, మునగ, డ్రాగన్‌ఫ్రూట్, నేరేడు, దానిమ్మ, కొబ్బరి తదితర పండ్ల మొక్కలను నాటిన రైతులకు వెనువెంటనే ఆధార్ లింక్‌తో బ్యాంకు ఖాతా నెంబర్ ఇస్తే డబ్బులు జమా అవుతాయన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, వ్యవసాయ విస్తరణాధికారి, ఏడీఏ, ఏపీఓ, ఎంపీఓ, ఎంఏఓ, ఎంపీడీఓలకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : గ్రామీణ ఉపాధిహామీ పథకం, హార్టికల్చర్ ద్వారా పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సహకాలను అందిస్తుందని ఎంపీడీఓ ఖాజా అస్గర్‌అలీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు ఎకరాల లోపు ఉన్న అనువైన భూమి కలిగి జాబ్ కార్డు ఉన్న ఎస్సీ, ఎస్టీ, మామిడి, నిమ్మ, బత్తాయి, జీడి మామిడి, దానిమ్మ, జామ, సీతాఫలం, సపోట, ఆయిల్‌ఫాం, నేరేడు, ఆపిల్ బేర్, దానిమ్మ, మునగ, డ్రాగన్ ఫ్రూట్, కొబ్బరి పండ్ల పెంపకానికి రాయితీ పొందడానికి ఈనెల 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆసక్తి గల రైతులు గ్రామపంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్‌అసిస్టెంట్, ఈసీ, ఏపీఓ, ఏఈఓ, ఉద్యానవన, పట్టుపరిశ్రమల శాఖ, ఏఓ, ఏఈఓ, ఎంపీడీఓ, ఎంపీఓలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


అవగాహన కల్పిస్తున్న హెడ్ కానిస్టేబుల్

అడవిదేవులపల్లి : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అడవిదేవులపల్లి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జిలాని అన్నారు. ఆదివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, కుల వివక్షతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మొబైల్ సైబర్ నేరగాళ్లు ఫోన్ కాల్స్ ద్వారా వెబ్ లింకుల ద్వారా ప్రజలను ప్రలోభాలకు గురి చేసి అకౌంట్లలోని డబ్బులను డ్రా చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను కూడా నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు పూర్ణచందర్‌రావు, అంజీ ఉన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం


రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులు

హాలియా : రక్తదానం చేస్తే ఆపదలో ఉన్నవారికి ప్రాణదానం చేసినట్లేనని ఎస్ఐ క్రాంతికుమార్, బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి అన్నారు. చంద్రశేఖర్ ఆజాద్ 117వ జయంతి సందర్భంగా దాతృత ఫౌండేషన్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఆదివారం పట్టణంలో ఆకాంక్ష హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయొచ్చన్నారు. యువకులు రక్తదానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా దాతృత ఫౌండేషన్ సభ్యులు కాంసాని వెంకట్‌రెడ్డి, పోలేపల్లి పునీత్, అనుముల అనిల్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో దాతృత ఫౌండేషన్ నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్ కంసాని శంకర్‌రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

విద్యార్థులకు 'వన్ ఛాలెంజ్' ఆర్థిక చేయూత


పెద్దవూర : శివాజీకి ఆర్థిక సాయం అందజేస్తున్న డీఎస్పీ వేణుగోపాల్‌రెడ్డి


తిరుమలగిరి : వికలాంగుడికి ట్రై సైకిల్ అందజేస్తున్న డీఎస్పీ వేణుగోపాల్‌రెడ్డి

పెద్దవూర : జార్ఖండ్‌లోని దనాబాద్ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్‌లో సీటు సాధించిన మండలంలోని పొట్టేవాని తండాకు చెందిన శివాజీకి 'వన్ ఛాలెంజ్' ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.50వేల ఆర్థిక సాయం అందజేశారు. శివాజీది పేద కుటుంబం కావడంతో అక్కడికి వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నాడని ఈనెల 17న సాక్షి దినతపత్రికలో 'సరస్వతి పుత్రుడికి ఆర్థిక చేయూతనివ్వరూ' అనే కథనాన్ని ప్రచురించింది. ఈ కథానానికి స్పందించిన ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డీఎస్పీ వేణుగోపాల్‌రెడ్డి ఆదివారం ఆ విద్యార్థి ఇంటికి వెళ్లి పై చదువుల కోసం రూ.50వేలను ఆర్థిక సాయంగా అందజేసి మాట్లాడారు. నిరుపేద కుటుంబంలో పుట్టి ఐఐటీలో ఆలిండియాలో ఉత్తమ ర్యాంక్ సాధించడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో రమావత్ వినోద్, బాలవర్ధి రాజు, సాగర్, నరేష్, రామంజిరెడ్డి, నాగేశ్వరావు, బాసు, అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు : మండలంలోని ముప్పారం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ఇంటర్ విద్యార్థిని జవేరియాకు 'వన్ ఛాలెంజ్' వ్యవస్థాపకుడు, డీఎస్పీ నూకల వేణుగోపాల్ రెడ్డి ఆదివారం రూ.25వేలను ఆర్థిక సాయం అందించారు. గతేడాది ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు రెండు రోజుల ముందు జవేరియా తండ్రి అబిద్ అలి అనారోగ్యంతో మృతి చెందాడు. తల్లి ముప్పారంలో తల్లిగారి ఇంటి వద్ద ఉంటూ కుట్టు మిషన్ కుట్టుకుంటూ కుటుంబాన్ని సాకుతుంది. వీరి కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వేణు గోపాల్ రెడ్డి రూ.25వేలను అందజేశారు. జంగారెడ్డి, దామోదర్ రెడ్డి, జానీ, షరీఫ్, నయీమ్, భార్గవి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

త్రిపురారం : మండలంలోని కంపాసాగర్ గ్రామానికి చెందిన దైద మహేశ్వరీ తల్లిదండ్రులు మరణించడంతో పై చదువులు చదువుకోవడానికి ఇబ్బందులు పడుతుంది. గ్రామస్తుల ద్వారా సమాచారం తెలుసుకున్న 'వన్ ఛాలెంజ్' ఫౌండేషన్ చైర్మన్, డీఎస్పీ నూకల వేణుగోపాల్‌రెడ్డి ఆదివారం గ్రామస్తులతో కలిసి మహేశ్వరీకి రూ. 25 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా నూకల వేణు గోపాల్ రెడ్డి సేవా గుణాన్ని గ్రామస్తులు అభినందించారు.

వికలాంగుడికి ట్రైసైకిల్ అందజేత

తిరుమలగిరి(నాగార్జునసాగర్): నిరుపేదలకు సాయం చేయడంలోనే నిజమైన ఆనందం ఉంటుందని 'వన్ ఛాలెంజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, డీఎస్పీ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన వికలాంగుడు సైదులుకు ఆదివారం 'వన్‌ఛాలెంజ్' ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్‌ను డీఎస్పీ అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోలేపల్లి సైదమ్మ అంజి, షేక్ నహీంపాషా, షరీఫ్, బొడ్డుపల్లి రవీంద్రచారి, నాగర్జున, శివ, కిరణ్, వసంత్, కృష్ణ పాల్గొన్నారు.

క్రీడాకారులకు క్రికెట్ కిట్లు పంపిణీ

గుర్రంపోడు : మండలకేంద్రంలో ఆరు గ్రామాల యువతకు క్రికెట్ కిట్లను 'వన్ ఛాలెంజ్' ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి డీఎస్పీ వేణుగోపాల్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు మార్గాలను ఎంచుకోకుండా ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చాడ చక్రవర్తి, మెగావత్ దస్రు, నాయకులు సైదిరెడ్డి, జానీ, జంగారెడ్డి, దామోదర్ రెడ్డి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మజ్దూర్‌సంఘ్ ఆవిర్భావ వేడుకలు

మిర్యాలగూడ : భారతీయ మజ్దూర్‌సంఘ్ 68వ ఆవిర్భావ వేడుకలను ఆదివారం మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్ ఇన్‌చార్జ్ అందె శ్రీనివాస్ పాల్గొని సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఎలాంటి రాజకీయ పార్టీకి సంబంధం లేకుండా కార్మికుల ప్రయోజనం, సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసే ఏకైక ట్రేడ్ యూనియన్ మజ్దూర్ సంఘ్ మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె.నర్సింహా, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవి, నాగేందర్, లింగయ్య, రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సమారాధన

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వ రస్వామి దేవాలయంలో ఆదివారం ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో బ్రాహ్మణ సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బ్రాహ్మణ పురోహితులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమన్‌రెడ్డి, పెద్దిశెట్టి సుధాకర్, ఘంటసాల శివప్రసాద్, రవిప్రసాద్, పాలగణపతిశర్మ, పాల సదాశివశర్మ, గణేశ్‌శర్మ, శ్రీనివాసశర్మ, సురభి సత్యనారాయణ, వైద్యుల కృష్ణమూర్తిశర్మ, జయప్రకాశ్‌శర్మ, శశికుమార్‌శర్మ, ఉప్పాల శ్రీకాంత్ శర్మ, డేరం సతీష్‌శర్మ, గాదె కిశోర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ రేఖశ్రీధర్

కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె


పెద్దవూరలో పంచాయతీ కార్మికులకు మద్దతు తెలుపుతున్న బీజేపీ నాయకులు


అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్మికులు

పెద్దవూర : పంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు బీజేపీ నాయకులు ఆదివారం మద్దతు ప్రకటించారు. అనంతరం ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ. 19,500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సుంకిరెడ్డి నారాయణరెడ్డి, నాయకులు చలమల్ల వెంకట్‌రెడ్డి, శంకర్ నాయక్, నరేష్, నాగయ్య, గంగ, పద్మ, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు పంచాయతీ కార్మికుల వినతి

నిడమనూరు : తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పంచాయతీ కార్మికులు ఆదివారం నిడమనూరు వచ్చిన అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కోటేశ్వరరావు, నాయకులు సత్యనారాయణ, విజయ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు నెరవేర్చాలి

డిండి : తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె ఆదివారం మండల కేంద్రంలో కొనసాగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా సహాయకార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వారిలోజోహర్‌లాల్, పరమేష్, పర్వతాలు, వెంకటయ్య, తిర్పతయ్య, ఖాజా, కర్ణాకర్, దావిదు, లలిత, వెంకటమ్మ పాల్గొన్నారు.

సాగర్‌లో ఘనంగా గంగమ్మ పండుగ


గంగమ్మకు పూజలు చేస్తున్న భక్తులు

నాగార్జునసాగర్ : త్వరలో సాగర్ జలాశయం నిండాలని మత్స్యకారులు ఆదివారం గంగమ్మకు మేక పోతులను కోళ్లను బలి ఇచ్చారు. యాభై ఏళ్లుగా ఇదే జలాశయాన్ని నమ్ముకొని నందికొండలో సుమారుగా 500నుంచి వెయ్యి మత్స్యకారుల కుటుంబాలు ప్రత్యక్షంగా పరోక్షంగా జీవిస్తున్నాయి. వీరు కులదేవతగా గంగమ్మను నమ్ముతారు. జలాశయంలో చేపల వలలు వేసే, తీసేసమయాల్లో ఎలాంటి అపాయం కలుగవద్దని గంగమ్మకు మొక్కుకున్నారు. సకాలంలో జలాశయం నిండాలని మత్స్య సంపద పెరిగి అన్ని కుటుంబాలకు పట్టెడన్నం దొరకాలని గంగమ్మ వేడుకున్నారు. జలాశయతీరంలోనే ఒక రాతి విగమాన్ని ఏర్పాటు చేసి అమ్మవారిగా ప్రతిష్ఠించి పసుపు, కుంకుమలను చల్లి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కారే రమణ, కార్యదర్శి కందాల తాతారావు, అప్పారావు, సత్యారావు, నాగరాజు దేవుడు, గణేష్, అప్పలరాజు, రమణ, రాజారావు, పుషపాటి మాసేనురంగా, మహేష్ పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు ప్రాధాన్యం ఇవ్వాలి

గుర్రంపోడు : తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్‌లకు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యం ఇవ్వాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు వెలుగు రవి ముదిరాజ్ అన్నారు. ఆదివారం గుర్రంపోడులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత గాని, గతంలో గాని ఏ ప్రభుత్వంలో ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పించలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం కేవలం ఒక ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల పదవులతోనే సరిపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం నాయకులు వెలుగు యాదయ్య, వెలుగు వెంకటాద్రి, చాడ చక్రవర్తి, వెంకన్న, వెలుగు అనిల్, నవీన్, రమేష్, చాడ రవి. కట్ట సతీష్ తదితరులు పాల్గొన్నారు.